శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పిడుగుపడి బాలుడు మృతి



**జలదంకి, మార్చి23, ప్రభాతవార్తః** జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో గురువారం పిడుగుపడి ఓచిన్నారి మృతిచెందాడు. గ్రామస్తుల కథనం మేరకు గ్రామ గిరిజన కాలనీకి చెందిన ఆవుల శ్రీనివాసుల కుమారుడు నాని(10), బాలుడితాత ఇరువులు బాతుల మేపుకై స్తానిక క్రాకమ్మచెరువు ప్రాంతానికి వెళ్ళారు. అయితే సాయంత్రంవేళ ఒక్కసారిగ ఉరుములు, మెరుపులతోకూడిన వర్షం మొదలైంది. ఆదేసమయంలో పెద్దశబ్దంతో ఉరుమురావడంతో పిడుగుపడింది. దీంతో తాత, మనుమడు క్రిందపడిపోయాడు. కొద్దిసేపటికి తాత లేచి మనుమడికై వెదికాడు. కిందపడివున్న బాలుడ్ని లేపేప్రయత్నంచేయగ విగతజీవుడైవున్నాడు. దీంతో అబోదిబోమంటూ గ్రామంలోకిళ్ళి కుమారుడు శ్రీనివాసలులు బందుమిత్రులకు తెలియజేశాడు. ఒక్కసారిగ పడుగువార్తవిని వారు గుండెలు బాదుకుంటు చెరువువద్దకువెళ్ళి కుమారుని మృతదేహాన్నిచూచి తల్లడిల్లిపోయారు. అందరిసాయంతో నివాసానికి తీసుకురావడంతో ఆప్రాంతం శోకసంద్రంలో మునిగిపోయింది. నాలుగవ తరగతి చదువుతు తాతకు తోడుగ బాతులకాడకువెళ్ళి ఇలావిగతజీవుడై రావడంపై అందరు కన్నీరుపెట్టారు. విషయం దావనంలా వ్యాపించడంతో గ్రామస్తులు బాలుని మృతదేహాన్ని చూసేందుకు తరలివెళ్ళారు. గ్రామ వి.ఆర్.ఒ బాలకోటయ్య కాలనీకివెళ్ళి వివరాలు నమోదుచేశాడు.

## మైక్రోసాఫ్ట్‌కు 103 మంది జెబి విద్యార్థులు ఎంపిక



**కావలి రూరల్, మార్చి 23 ప్రభాతవార్త** జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అదనపు స్కిల్స్ నిమిత్తం ఈ నెల 20,21,22,23 తేదిలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో మైక్రోసాఫ్ట్ ఆన్‌లైన్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఇందులో 103 మంది విద్యార్థులు నమోదు చేసుకొని కోర్సు ను పూర్తి చేశారు. విద్యార్థులకు గురువారం విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి కళాశాలలోని ఆయన కార్యాలయంలో సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జవహర్‌భారతిలో అకాడమిక్ ఎక్స్‌లెన్స్, క్రీడలు, సమాజం పట్ల అవగాహన, సేవ తదితర అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుండి విద్యార్థులు, అధ్యాపకుల అభివృద్ధి కొరకు సహకారం అందిస్తుందన్నారు. దీని ఫలితంగా నాక్ ఏ గ్రేడ్ రెండు పర్యాయాలు, సిపిఇ రెండు సార్లు రాష్ట్రంలో అత్యుత్తమ కళాశాలగా రాష్ట్ర ప్రభుత్వం చేత పొందడం, ఇటీవల డాక్టర్ వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు కూడా జరిగిందని తెలిపారు. ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యార్థులకు అదనపు స్కిల్స్ నిర్వహించాలనే ఉద్దేశంతో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారితో టైఅప్ అయి 103 మంది విద్యార్థులు నాలుగు రోజులు మైక్రోసాఫ్ట్ ఆన్‌లైన్ సర్టిఫికేట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగిందన్నారు. విద్యార్థులు క్వాలిఫై సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.కె.షరీఫ్ మాట్లాడుతూ మ్యాజిక్ బస్ కంపెనీ తరపున విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కల్పించడం జరుగుతుందన్నారు. జవహర్ భారతి కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు ప్రోత్సా హం ఇవ్వడం వల్ల చేయగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ అండ్ హెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపకులు డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు, డాక్టర్ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ గ్రీవెన్స్‌లో స్వల్పమార్పు

**నెల్లూరు అర్బన్, మార్చి23, ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం పరిధిలోని ఎటువంటి రెవెన్యూ సమస్యలపై 24వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 09:30నిమిషాలకు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్పెషల్ గ్రీవెన్స్ జరుగుతుందని తెలిపి ఉన్నారు కానీ, తిక్కన ప్రాంగణం బదులు ఎస్ఆర్ శంకరన్ హాలు నందు మార్పు చేయబడిందని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున నెల్లూరు రూరల్ మండల పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలపై సంబంధించిన అధికారులు ఎస్ఆర్ శంకరన్‌హాల్ నందు హాజరు కావలసినదిగా తెలిపారు.

## జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నెల్లూరు కమీషనర్ హరిత

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త** డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా ఈ నెల 22,23వ తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో నెల్లూరు పురపాలక సంఘ కమీషనర్ హరిత పాల్గొన్నారు. రాష్ట్ర, పట్టణాభివృద్ధి విభాగాలు, పట్టణస్థానిక సంస్థలు పాల్గొన్న ఈ సదస్సులో ప్రయివేటు ఫైనాన్సింగ్ వినియోగంపై అవగాహన కల్పించారు. రెండురోజుల పాటు జరిగిన ఈ సదస్సులో వివిధ కార్పొరేషన్ల కమీషనర్లు, పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త** పవిత్ర రంజాన్‌మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉపవాస దీక్షలు నేటి నుంచి 30రోజులు పాటు ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉంటూ దీక్షలు కొనసాగిస్తున్నట్లుగా నెలవంక కనపడటంతో పవిత్ర మాసం మొదలైనట్లు మత పెద్దలు తెలిపారు.

## మరోసారి అకాలవర్షం కుదేలైనరైతు



**జలదంకి, మార్చి23, ప్రభాతవార్తః** అకాలవర్షం మరోమారు రైతన్నలను నిండాముంచింది. జలదంకి మండలంలో గురువారం సాయంత్రం ఒక్కసారిగ ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన జడివానకురిసింది. దీంతో ధాన్యపురాసులు వర్షపునీటిలో తేలియాడుతున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన వరిపంట ఇలా అకాలవర్షాలకు తడిసిముద్దైపోవడంతో వారు దిక్కుతోచని స్తితిలో పడిపోయారు. కమ్మవారిపాళెం, చామదల, చినక్రాక, జలదంకి తదితర గ్రామాలలో దాన్యపు రాసులు పోసివున్నారు. అయితే వర్షసూచనతో అప్రమత్తమైన రైతులు తగుజాగ్రత్తలు తీసుకున్నప్పటికి వర్షభీబత్సంముందు వాటిని కాపాడుకోలేకపోయారు. వాన తగ్గిన అనంతరం రాసులవద్దకువెళ్ళి వారు లబోదిబోమన్నారు. దేవుడా ఇదేమిశిక్షఅంటూ బావురుమన్నారు. పెట్టిన పెట్టుబడులు ఎలాతీర్చాలి అంటూ నిట్టూర్చారు. ఇటీవల నిన్నమొన్నకురిసిన అకాలవర్షాలకు గింజలు నేలరాలడం, రాసులు తడవడం వంటి వాటితో కర్షకులు కన్నీరుపెట్టుకోవడం మరువకముందే తిరిగి మరోసారి ప్రకృతి పగపట్టడంతో పాపం రైతాంగం ఏంచేయాలో తెలియని అయోమయంతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం కనికరించి అందరిని ఆదుకోవాలని రెండుచేతులెత్తి వేడుకుంటున్నారు.

## భక్తుల్ని ఆకట్టుకున్న మహాలక్ష్మమ్మ గ్రామోత్సవం



**కావలి, మార్చి 23 ప్రభాతవార్త** ముసునూరులో వేంచేసి వున్న మహాలక్ష్మమ్మ ఆలయంలో ఉత్స వాల సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. విశేష గజమాలలతో అమ్మవారిని అలంకరించిన ఊరేగింపును భక్తులు దర్శించుకొని తరించారు. ఆలయ నిర్వాహకుడు, శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి నేత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఉత్స వాలు గురువారంతో ముగిశాయి.

## మళ్లీ అకాల వర్షం...రైతుల్లో మొదలైన అలజడి

**బిట్రగుంట, మార్చి 23 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడుకున్న వర్షం పడటంతో రైతుల్లో అలజడి మొదలైంది. గత మూడు రోజుల క్రిందట కురిసిన అకాల వర్షాలు వల్ల నేలకొరిగిన పంట, తడిచిన ధాన్యాన్ని జాగ్రత్త చేసుకునే సమయంలో మళ్లీ వర్షం కురవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. వాతావరణ శాఖ అంచనాల మేరకు మరలా అకాల వర్షాలు కురుస్తాయని తెలుస్తుండటంతో రైతులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఎదురవుతుంది. ఈదురు గాలుల వల్ల మండంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కల్గింది.

# అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంట

### ఉరుములు, మెరుపుల వర్షానికి అతలాకుతలమైన కావలి

### నేలకూలిన కరెంటు స్తంభాలు, చెట్లు, హోర్డింగ్‌లు

**కావలి, మార్చి 23 ప్రభాతవార్త** కావలి పట్టణంలో గంట పాటు భయంకరమైన గగుర్పాటు చెందేలా ఉరుముల, మెరుపుల వర్షానికి కావలి అతలాకుతలమైంది. ఈ వర్షపు గాలులకు పలు చోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. చెట్లు విరిగి పడిపోయాయి. పలు చోట్ల అమ్మవారి వేడుకలకు ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు పడిపోయాయి. పెద్దపెద్ద ఫ్లెక్స్ లు క్రిందపడిపోయాయి. ముసునూరు వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాలు వేరే వైపు మళ్లించారు. ఈ ఉరుముల, మెరుపులు ఏ నిమిషంలో పైనపడతాయో అన్న భయానక వాతావరణానికి కావలి లోనైంది. పెద్ద వర్షం గంట పాటు కుమ్మరించింది. మురికి కాలువలు పొంగి రోడ్ల మీదకు పరుగులు తీయడంతో దుర్గంధభూయిష్టంగా వీధులు మారాయి. ఈ ఉరుముల, మెరుపుల గాలి వర్షానికి కావలి పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు గండిపడింది. చీకట్లలో పలు ప్రాంతాలు మగ్గాయి.

**జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్...**

కావలి పట్టణ ముసునూరు మహాలక్ష్మమ్మ తిరునాళ్ళ సందర్భంగా జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు ఈ వర్షపు గాలికి నేలకొరిగాయి. దీంతో ముసునూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. నెల్లూరు వైపు, ఒంగోలు వైపు వెళ్లాల్సి న వాహనాలను వివిధ ప్రాంతాల మీదుగా మళ్లించారు. కనీవినీ ఎరుగని రీతిలో గంట పాటు ఉరుముల, మెరుపుల గాలి వర్షానికి కావలి ప్రజానీకం భీతిల్లింది. వృద్దులు, చిన్నారులు గందరగోళానికి లోనయ్యారు.

**లబోదిబోమంటున్న రైతులు**







**కావలి రూరల్:** కావలి రూరల్ మండలంలో గురువారం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. కోసిన పంట కుప్పల క్రిందకు నీరు వచ్చి చేరడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం వర్షానికి నేలకొరిగిన పంట, తడిచిన ధాన్యం జాగ్రత్త చేసుకుంటున్న సమయంలో మరలా అకాల వర్షం పడటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. దాదాపు గంట పాటు కురిసిన భారీ వర్షానికి ఆరబెట్టుకున్న ధాన్యాన్ని కప్పుకునే సమయం కూడా లేకపోవడంతో కొన్ని చోట్ల ధాన్యం నీటి పాలైంది. దీంతో రైతులు పెట్టుకున్న చివరి ఆశలు కూడా అడియాసలయ్యాయి. ఇకచేసేదేమి లేక ఆరబెట్టుకున్న వరి ధాన్యాన్ని పట్టలతో కప్పుకుంటున్నారు. వర్షం ఇలాగా కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. మెరుపులతో కూడిన వర్షం వల్ల మండలంలో పలు చోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి నష్టపరిహారం చెల్లించకపోతే రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి లేదని వాపోతున్నారు.

### ఈదురు గాలులు... పలుచోట్ల ప్రమాదాలు

**కందుకూరు, మార్చి23, ప్రభాతవార్త** కందుకూరు ప్రాంతంలో గురువారం అకస్మాత్తుగా వర్షం పడింది. దీంతో పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. భారీ వర్షం, ఈదురు గాలులు, పిడుగుపాట్లు మూలంగా ప్రజానీకం ఉక్కిరి బిక్కిరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 7గంటల వరకు కందుకూరు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కందుకూరు మండలం కొండి కందుకూరులో పిడుగుపాటుకు రెండు పాడి గేదెల మృతిచెందాయి. కృష్ణవేణి కుటుంబానికి చెందిన ఈ



గేదెలు సమీప పొలంలో మేత మేయడానికి వెళ్లాయి. చెరువు గట్టుమీదుపిడుగు పడటంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతిచెందినట్లు గ్రామసర్పంచ్ కుమ్మరి బ్రహ్మయ్య తెలిపారు. ఈఘటనపై తహశీల్దార్ సీతారామయ్యకు, పశువైద్యులు సుధాకర్‌కు తెలియజేశామని వారు స్పందించి నష్ట వివరాలు సేకరించారని చెప్పారు.

# ఎఫ్‌పీవోలను మరింత బలోపేతం చేసేలా చర్యలు







**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** జిల్లాలో ఎఫ్‌పీవోలను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు సమీపంలో ఉన్న ఎఫ్‌పీవోను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ దాని అనుబంధ శాఖల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆర్‌బీకేలను ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు కావాల్సి న అనేక విషయాలను అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్యానవన , ఇతర అనుబంధ శాఖలను సమన్వయం చేసుకుని ఎఫ్‌పీవోల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపడుతున్న లేగుంటపాడు ప్రగతి యువకేంద్రం ఎఫ్‌పీవోను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని, ఈ కేంద్రాన్ని జిల్లాలోని మిగతా ఎఫ్‌పీవోలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖకు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తులను ఒకచోట చేర్చి తద్వారా రైతులకు వారు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించేలా ఎఫ్‌పీవోలు చొరవ తీసుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో మహిళా మార్టులు, మొబైల్ మార్టులు కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి సూచనలు, సలహాలతో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి రైతుల సమస్యలపై ప్రత్యేకంగా తమ దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా వ్యవసాయ అనుబంధ శాఖలను సమన్వయం చేసి వాటిని బలోపేతం చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రదానంగా రైతులు పండించిన పంటకు నాణ్యమైన ధర అందించడమే ప్రదాన ఉద్దేశమన్నారు. లేగుంటపాడులోని ప్రగతి యువకేంద్రం నాబార్డు ద్వారా అనేక సదుపాయాలను పొందడం జరిగిందని, రైతులు కూడా వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రగతి యువకేంద్రంలో ఏరానపటు చేసి ఉన్న సూపర్ బజార్, మహిళలు చేసిన హ్యాండ్ బ్యాగ్‌లు నిశితంగా పరిశీలించారు. కూరగాయలు పండించిన రైతులతో కూడా ప్రత్యేకంగా చర్చించారు. ఈ ప్రగతి యువకేంద్రం ప్రాంగణంలో నాబార్డు ద్వారా పొందిన సోలార్ కోల్డ్ స్టోరేజీ, సోలార్ డ్రైయర్ వాటిని నిశితంగా పరిశీలించారు. ఏపీఎంఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, డీహెచ్‌వో సుబ్బారెడ్డి, రాష్ట్ర వ్యవసాయసలహామండలిసభ్యులు నిరంజన ్‌బాబురెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ప్రగతి యువకేంద్రం చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, సీఈవో భూపేష్ రెడ్డి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన

**నెల్లూరు క్రైమ్, మార్చి23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎస్పీ సిహెచ్ విజయరావు ఆధ్వర్యంలో నగర ట్రాఫిక్ డిఎస్పీ సుభాన్‌భాషా ఆధ్వర్యంలో గురువారంద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ మీద అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అందరూ హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పీ సుభాన్‌భాషా మాట్లాడుతూ ఎనో న ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరంచి ఉన్నందువల్ల ప్రాణాపాయం లేకుండా బయటపడిన అనేక ఘటనలు వివరించారు. అందువల్ల ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. నేటి సమాజం లో కొంతమంది యువకులు హెల్మెట్ లేకుండా అధిక వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనల్లో మృతిచెందిన సంఘటనలు చాలా ఉన్నాయని వివరించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరమ్మ, సబ్ ఇన్స్పెక్టర్లు రంగనాథ్‌గౌడ్, చంద్రమౌళి, నాగరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి

**నెల్లూరు, మార్చి23, ప్రభాతవార్త** ప్రధానమంత్రి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



0-6సంవత్స రాల లోపు చిన్నారులకు చిరుధాన్యాలను ఇప్పటి నుంచే అలవాటు చేసేలా, గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వినియోగించేలా అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఏప్రిల్ 3వ తేదీ నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పొదుపు మహిళలను భాగ స్వాయ్యం చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఐసిడిఎస్, డిఆర్‌డిఏ, వ్యవసాయ, పంచాయతీశాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరికి చిరుధాన్యాల ప్రయోజనాలు తెలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్, డిఆర్‌డిఏ పీడీలు సౌజన్య, సాంబశివారెడ్డి, జడ్పీసీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు, బీసీవెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సిడిపిఓ అనురాధ, ఎస్జీవో కవితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

- నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ప్రకటనపై హర్షం



కుప్పం, మార్చి 23 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చిత్రపటానికి రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం అధ్వర్యంలో నాయీ బ్రాహ్మణులు పాలాభిషేకం చేశారు. కదిరి నియోజకవర్గంలో జరిగిన బిసిల సదస్సులో నారా లోకేష్ నాయీ బ్రాహ్మణులకు తప్పకుండా ఎమ్మెల్సీ సీటు కేటాయిస్తామని చెప్పడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు మోసం చేశారన్నారు. కార్పోరేషన్ ఏర్పాటుచేసి మూడేళ్ల అయినా ఒక్కరూపాయి నిధులు కేటాయించలేదన్నారు. అలాగే 610 ఆలయాల్లో డైరెక్టర్ పోస్టులు కేటాయిస్తామని జిఓ తెచ్చినా ఆచరణలో జాప్యం చేస్తున్నారన్నారు. ఆలయ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు వెంటనే డైరెక్టర్లుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసారి తెలుగుదేశం పార్టీకి నాయీ బ్రాహ్మణులు అండగా నిలుస్తామన్నారు. ఈసందర్భంగా ఆయన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఎపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, యువనేత నారా లోకేష్, బిసి అధ్యక్షుడు కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారుల నిర్మాణ పనులు వేగవంతం

- జాయింట్ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

చిత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త:

జిల్లా అభివృద్ధికి తోడ్పడే జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవతం చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ఎన్‌హెచ్ 71, పీలేరు-కాలూరు రోడ్డు పనులకు సంబంధించి జెసి డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ రొంపిచెర్ల మండలం బొంబాయిగారిపల్లి, బండకిందపల్లి, పెద్దగొట్టుగల్లు, సదుం మండలం ఊటుపల్లిల్లో పెండింగ్‌లో వున్న రోడ్డు పనులను త్వరితంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయడంపై సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా జెసి పెండింగ్‌లో వున్న ప్రతి రోడ్డుకు పనుల కారణాలను అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, కలెక్టరేట్ జి,ఇ సెక్షన్ సూపరిటెండెంట్లు వెంకటేశ్వర్లు, మురళి, పులిచెర్ల తహసిల్దారు అమరనాథ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన ఛోరీ.. దుండగులు అరెస్ట్

-రూ॥4.50లక్షల విలువ చేసే 11 ద్విచక్రవాహనాలు స్వాధీనం

నాగలాపురం, మార్చి23, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనాల ఛోరీలకు పాల్పడుతున్న నలుగురు దుండగులు పట్టుబడినట్లు డిఎస్పీ రామరాజు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఆయన పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఐ హనుమంతప్ప తమ సిబ్బందితో కలిసి నాగలాపురం తూర్పు ఆర్చీ వద్ద వాహన తనిఖీలు చేపట్టిన నేపధ్యంలో అటువైపుగా రెండు ద్విచక్రవాహనాల్లో నలుగురు అతివేగంగా వస్తుండటం గమనించి, అదుపులోకి తీసుకుని విఛారించగా వారు ద్విచక్ర వాహన ఛోరీలకు పాల్పడుతున్నట్లుగా తెలిసిందన్నారు. మండల పరిసర గ్రామాలకు చెందిన అజయ్(20), వినోద్‌కుమార్(20), విష్ణు(19), ప్రత(32)లు సులభ తరహాపద్ధతిలో డబ్బును సంపాదించి, జాల్సాలు చేసేందుకు ఛోరీలకు పాల్పడినట్లు విఛారణలో తెలిసిందన్నారు. వీరు ఛోరిచేసి దాచిఉంచిన 11 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వీటి విలువ రూ॥4.50 లక్షలు ఉంటుందన్నారు. నిందితులుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహన ఛోరీలకు పాల్పడుతున్న దుండగులను పట్టుకోవడం ప్రతిభను కనపరిచిన సిఐ శివకుమార్‌రెడ్డి,ఎస్ఐ హనుమంతప్ప, పోలీస్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు. రివార్డులను అందజేశారు.

## కుప్పం..వి.కోటలో వేయింగ్ మిషన్లు మంజూరు

- ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి

కుప్పం, మార్చి 23 ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్వర్యంలో కుప్పం, వి.కోటలో వేయింగ్ మిషన్లు ఏర్పాటు కు కమీషనర్ వీర పాండ్యన్ అంగీకరించార ని ఎపిసిఎస్‌సి డైరెక్టర్ మైసూరు శ్రీనివాసమూర్తి తెలిపారు. గురువారం విజయవాడలో జరిగిన ఎపి పౌరసరఫరాల శాఖ పాలకమండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కుప్పం, వి.కోట ప్రాంతాల్లో సివిల్ సప్లైస్ గోడౌన్లు ఉన్నాయని ఇక్కడ నుంచి వివిధ మండలాలకు బియ్యం, ఇతర నిత్యావసరాలు సరఫరా అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో తూకాల్లో తేడాలు రాకుండా ఉండేందుకు వేయింగ్ మిషన్లు ఏర్పాటుచేయాలని కోరడంతో కమీషనర్ సానుకూలంగా స్పందించార న్నారు. లబ్ధిదారులకు నిత్యావసరాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలి

-పలమనేరు వర్కింగ్ జర్నలిస్టులు



పలమనేరు,మార్చి 23,ప్రభాతవార్త:

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని పలమ నేరు వర్కింగ్ జర్నలిస్టులు డిమాం డ్ చేశారు.గురువారం సేవ్ జర్నలి జం డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఎపియూడ బ్ల్యూజే)పిలుపు మేరకు పలమనేరు ఆర్డీఓ శివయ్యకు జర్నలి స్టుల సమస్యలపై స్థానిక జర్నలిస్టు లు వినతిపత్రం అందించడం జరిగింది.ఈ మేరకు సీనియర్ పాత్రికేయులు ఆదిశేషయ్య,శ్యామ్,లోకనాథ్ మాట్లాడుతూ సంపాదకులు,జర్నలిస్టుల స్వతంత్రతను కాపాడాలని,ప్రతీకార రాజకీయాల నుండి ప్రకటనల జారీని తొలగించాలని కోరారు. జర్నలిస్టులు,మీడియా సంస్థలపై దాడులను ఆపాలని, కేంద్రం,రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు.రైల్వేలో అన్ని రాయితీలను పునరుద్దరించాలని,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌ను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగం వెలకట్టలేనిది

పెద్దపంజాణి,మార్చి 23,ప్రభాతవార్త:



వీరుల త్యాగాలు వెలకట్టలేనిదని నాగిరెడ్డిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి పేర్కొన్నారు.అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అమరవీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన వీరులు భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లన్నారు.ఇలా దేశం కోసం చిన్న వయసులో ఉరికంబం ఎక్కిన వీరి వీరత్వం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత,వాణిశ్రీ,హేమంత్,రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జాతీయ యువ స్వచ్ఛంద సేవా కార్యకర్తలకు ఆహ్వానం

చిత్తూరురూరల్, మార్చి 23 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సమితిలకు యువజన, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల యందు సేవాభావంతో జాతీయ యువ స్వచ్ఛంధ సేవా కార్యకర్తలుగా పనిచేయుటకు యువతీ యువకుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అభికారి బి. ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18-29సంవత్సరాల వయస్సు కలిగి, పదవతరగతి విద్యార్హతతో స్వచ్ఛంద సేవ చేసే స్వభావం కలిగివుండాలన్నారు. ఈనెల 24వ తేది లోపు అభ్యర్థులు www.nyks.nic.in వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అతిధి ఉపన్యాసకులకు ఆహ్వానం

చిత్తూరురూరల్, మార్చి 23 ప్రభాతవార్త:

పివికెయన్ ప్రభుత్వ కళాశాల నందు అతిధి ఉపన్యాసకులుగా పనిచేయుటకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ డా.జి.ఆనందరెడ్డి తెలిపారు. కళాశాల నందు యుజి, పిజి తరగతులకు బోధించుటకు తెలుగు, గణితం, కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, హార్టికల్చర్, జువాలజీ, బోటనీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీలు వున్నాయనీ, అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ తప్పని సరి చేసివుండాలనీ పిహెచ్‌డి/సెట్/నెట్ బోధనానుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ధరఖాస్తులను ఈనెల 31లోపు చేసుకోవాలనీ, ఇతర వివరాలకు సెల్‌నెం.9393117566ను సంప్రదించాలని కోరారు.

## వినాయకస్వామి ఆలయానికి రూ.60వేల విరాళం

చిత్తూరురూరల్, మార్చి 23 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం న్యూ బాలాజీ కాలనీలో వెలసిన పంచముఖి వినాయకస్వామి ఆలయ అభివృద్ధికి మాజీ కౌన్సిలర్ పార్థసారధినాయుడు రూ. 60వేలు విరాళం అందజేసారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందజేస్తానని నిర్వాహకులకు తెలిపారు. కాగా ఆయనను ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తల మండలి సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్యకర్తలు శక్తి వేల్‌స్వామి, ఏ.సి. మాధవనాయుడు, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన

- డిఆర్ఓ రాజశేఖర్

చిత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త:

డ్రగ్స్ వినియోగిస్తే కలిగే నష్టాలపై యువతకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. డిఆర్ఓ సమావేశహాలులో గురువారం విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఎడి శ్రీనివాస్, జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి దయాసాగర్, స్త్రీ శిశు సంక్షేమశాఖ పిడి నాగశైలజలతో కలిసి డ్రగ్స్ కట్టడికి మాస్టర్ శిక్షణ ద్వారా విద్య, వైద్య, స్త్రీ శిశుసంక్షేమశాఖ, ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు ఒకర్రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ మాట్లాడుతూ మత్తుపదర్థాలు, డ్రగ్స్ బారిన యువత పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. డ్రగ్స్, మత్తు పదర్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రముఖ కూడలి ప్రాంతాల్లో, ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డ్రగ్స్‌ను కట్టడి చేయడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. ఇందులో విద్య, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ, ఎక్సైజ్ శాఖ, స్వచ్ఛంధ సంస్థలతో కలిసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు పైబడిన యువత ఎక్కువగా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో విద్య, వైద్య, ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు

కుప్పం, మార్చి 23 ప్రభాతవార్త

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గురువారం సాయంత్రం నెలవంక దర్శనం ఇవ్వడంతో శుక్రవారం వేకువజామునుంచి ఉపవాస దీక్షలను ముసి ్లం సోదరులు చేపట్టనున్నారు. గురువారం రాత్రి నుంచే మసీదుల్లో తరావీహ్ నమాజు ప్రార్థనలను మత గురువులు ప్రారంభించారు. నెలరోజుల పాటు ముస్లింసోదరులు నియమనిష్టలతో రమజాన్ ఉపవాసదీక్షలు చేపడతారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మా భూములకు పరిహారం పెంచితేనే భూములిస్తాం

కోట, మార్చి 23 ప్రభాతవార్త

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ రైతులకు సంబంధించిన భూములను సాగరమాల రోడ్డు నిర్మాణం కోసం తీసుకుంటున్నారని, అయితే పరిహారం విషయంలో మాత్రం తమకు అన్యాయం చేస్తున్నారని ఆ గ్రామ మాజీ జలసంఘం అధ్యక్షులు నేదురుమల్లి హరిప్రసాద్‌రెడ్డితో పాటు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ సాగరమాల రోడ్డు నిర్మాణం కింద మా భూముల్లో సర్వే జరిపి భూములు తీసుకునేందుకు పరిహారం జాబితాను కూడా అధికారులు ప్రకటించారని చెప్పారు. ఒక ఎకరాకు రూ.9.40 లక్షలు పరిహారం ఇస్తామని ప్రకటించారని, అయితే ఈ పరిహారం ఏ ఒక్కరూ తీసుకోవడానికి సిద్దంగా లేరన్నారు. మా భూముల సాగుబడి సామర్థ్యాన్ని బట్టి ఎకరా రూ.14 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు ధర పలుకుతుందన్నారు. ఈ భూముల ద్వారా సాగు చేసుకొని తమ కుటుంబాలు జీవనం పొందుతున్నామని తెలిపారు. మా భూముల మధ్యలో భూభాగం రోడ్డు పథకానికి సమీకరించుకోవడానికి తాము సాగు చేసుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం తాము కోరిన విధంగా పరిహారం ఇవ్వలేకపోతే మండలంలో ఏ రెవెన్యూ గ్రామంలో అయినా సమాన విస్తీర్ణం కలిగిన సాగు భూములను తమకు మంజూరు చేయాలని నేదురుమల్లి హరిప్రసాద్‌రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కొత్తపాలెం రైతులకు పరిహారం విషయంలో పున:పరిశీలించాలని కోరారు.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు

కోట, మార్చి 23 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో బిటెక్ ఫైనలియర్ చదువుతున్న కంప్యూటర్, ఐటి, ఈసిఈ విద్యార్థులకు గురువారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. బెంగళూరుకు చెందిన లుమెన్ టెక్నాలజీస్ వారు ప్రాంగణ ఎంపికలను వర్చువల్‌గా నిర్వహించారు. ఈ ఎంపికలకు ముందుగా వీరికి ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహింరు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు హాక్స్‌డాన్ విధానంలో రెండో రౌండ్ నిర్వహించారు. తర్వాత వీరికి టెక్నికల్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించి ఏడుగురిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 7.5 లక్షలు ఇవ్వనున్నట్లు కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ ఎన్.కిషందర్ తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రాంగణ ఎంపికలు కాస్త మందగమనంలో ఉన్నప్పటికీ కళాశాలకు ఇప్పటివరకు 26 కంపెనీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో అధిక వేతనంలో ఏడుగురు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎంపికైన విద్యార్థులను విజయకుమార్‌రెడ్డి అభినందించారు. ఎంపికైన విద్యార్థులు లక్ష్మీప్రియ, వర్షిత, రమాదేవి, మునీష, ధనశేఖర్, చైతన్య, దొరసానమ్మ ఉన్నారు.

## పేద బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక చేయూత

కోట, మార్చి 23 ప్రభాతవార్త

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో అర్చకత్వంతో జీవనం సాగిస్తూ ప్రమాదంలో తుంటి ఎముక ఆపరేషన్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కోన సాయిబాబా స్వామికి శ్రీసీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం, ఫల సరుకులు, కూరగాయలు కలిపి రూ.14 వేలు అందజేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి దివి అనంతబాబు తెలిపారు. ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ప్రవాస భారతీయులు మధుకిరణ్‌రెడ్డి, శేషాద్రిశర్మ, నారాయణరావు, సాయికల్యాణ చక్రవర్తి, నాగరాజు, నందకిషోర్ శర్మల సహకారంతో ఈ సహాయాన్ని అందజేసినట్లు అనంతబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్‌శర్మ, సుశాంతి, రాజా, మీనాక్షి, పవన్, వెంకటేశ్వర్లు, చలపతిస్వామి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్

కోట, మార్చి 23 ప్రభాతవార్త

కోట మండలంలోని గూడలి, కోట గ్రామాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపిడిఓ మారెళ్ల భవాని తెలిపారు. గురువారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ, అభ్యర్థులు పదోతరగతి పాసై ఉండాలని, గ్రామ వాలంటీర్లుగా ఏ గ్రామ పంచాయతీలో పనిచేయాలని ఆశిస్తారో ఆ గ్రామ పంచాయతీకి చెందిన వారై ఉండాలన్నారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. క్రమశిక్షణతో, నిజాయితీగా సేవ చేయదలచుకున్న వారే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. కోటలో రెండు, గూడలిలో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 28న దరఖాస్తుల పరిశీలన ఉంటుందని తెలిపారు. వాలంటీర్లుగా ఎంపికైన వారు 29 నుంచి విధి నిర్వహణలో ఉండాల్సి ఉంటుందని ఎంపిడిఓ తెలిపారు.

## గ్రంధాలయానికి పుస్తకాలు వితరణ

సూళ్లూరుపేట, మార్చి 23 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీరామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు ఎన్‌ఆర్ఐవిఎ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల గ్రంథాలయానికి 500 పుస్తకాలను గురువారం బహూకరించారు. సూళ్లూరుపేటకు చెందిన ఎన్‌ఆర్ఐలు డాక్టర్ సముద్రాల రాములు, డాక్టర్ సుశీల అమెరికాలో ఉన్నారు. వారి సంస్థ ద్వారా సూళ్లూరుపేటలోని కాళంగి శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ పుస్తకాల పంపిణీ జరిగింది. పుస్తకమిత్ర అనే కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా పలు పాఠశాలలకు పుస్తకాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమే.. అయినా పట్టించుకోరు

- పట్టణంలో ఆర్అండ్‌బి రోడ్డు దుస్థితి

సూళ్లూరుపేట, మార్చి 23 ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు. ఎన్నో ఏళ్లుగా జాతీయ రహదారి నుంచి పట్టణంలోని ప్రవేశించే ప్రధాన మార్గమైన ఆర్అండ్‌బి రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. స్మశానం వద్ద నుంచి పోలీసుస్టేషన్ వరకు ఆర్అండ్‌బి రోడ్డు మొత్తం పెద్ద గుంటలమయంగా మారింది. ద్విచక్ర వాహనదారులకు తరచూ ఈ గుంటల బారిన పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంత మంది అధికారుల దృష్టికి తీసు కొచ్చినా కంటితుడుపు చర్యలు చేపట్టడం మినహా శాశ్వత పరిష్కారాన్ని మాత్రం చూపలేకపోతున్నారు. వర్షం వచ్చిందంటే పెద్ద చెరువును తలపిస్తుంది. అప్పుడు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే సాహసంతో కూడుకున్నదే. ఎక్కడ ఏ గుంట ఉందో తెలియడం కష్టం. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై పయనించాలంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఈ మార్గం గుండాలనే ప్రజాప్రతినిధులు, పలువురు విఐపిలు పట్టణంలోకి వస్తూ పోతుంటారు. అయినా వీరికి ఈ రోడ్డు గురించి పట్టదు. ఆర్అండ్‌బి వారు మరమ్మతులు చేయాలని మున్సిపాలిటీ వారు చెప్తున్నారు. ఆర్అండ్‌బి వారు ఇదేమీ పట్టనట్టు తమపని తాము చేసుకుంటున్నారు. ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం మినహా ఏమీ చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులుస్పందించిశాశ్వతపరిష్కారంచూపితే ప్రజల ప్రాణాలు కాపాడిన వారవుతారు.

## చెక్కుబౌన్స్ కేసులో జైలుశిక్ష

సూళ్లూరుపేట, మార్చి 23 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలో చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి వి.లీలాకృష్ణారెడ్డి అనే వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.9 లక్షల జరిమానా విధిస్తూ గురువారం స్థానిక మేజిస్ట్రేట్ ఎస్.అనూష తీర్పునిచ్చారు. లీలాకృష్ణారెడ్డి పి.వెంకటేష్ చెక్కు బౌన్స్ కేసు వేయగా మేజిస్ట్రేట్ ఈ తీర్పునిచ్చారు.

## ప్రతి విద్యార్థిని విద్యావంతులు చేయడమే జగనన్న లక్ష్యం

- సర్పంచ్ పంజా వసంతకుమారి

ఓజిలి, మార్చి 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గంలో కిలివేటి సంజీవయ్య పాలన అద్భుతంగా సాగుతోందని ఓజిలి మండలం సగుటూరు సర్పంచ్ పంజా వసంతకుమారి కొనియాడారు. అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే సంజీవయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో సిమెంటు రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మారాయని ఆమె అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ అందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న ధ్యేయంతో అమ్మఒడి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులపై మరింత శ్రద్ధ వహించి పౌష్టికాహార లోపం లేకుండా మధ్యాహ్న భోజన పథకంలో సమూల మార్పులు తెచ్చారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

## వైసీపీకి కౌంట్‌డౌన్ మొదలైంది

ఓజిలి, మార్చి 23 ప్రభాతవార్త



అధికార వైసీపీకి కౌంట్‌డౌన్ మొదలైందని మండల అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, నాయకులు కంకణాల వరప్రసాద్‌నాయుడు అన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఎమ్మెల్యే కోటా ఎంఎల్‌సి టీడీపీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ విజయంతో చరిత్ర సృష్టించారని తెలిపారు. టీడీపీకి 23 ఓట్లు రావడం రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి సంకేతం అన్నారు. ఈ సందర్భంగా వారి నివాసం వద్ద పార్టీ శ్రేణులు కలిసి మిఠాయిలు పంచుకున్నారు. పంచుమర్తి అనురాధ విజయానికి కృషి చేసిన ప్రతి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

## చిట్టేడులో పోషణ పక్వాడా కార్యక్రమం

కోట, మార్చి 23 ప్రభాతవార్త

కోట మండలం చిట్టేడులోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకుంటే మంచి పోషకాలు అందుతాయని అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం తప్పకుండా గర్భిణులు, బాలింతలు తీసుకుంటే రక్తహీనత తలెత్తదని పేర్కొన్నారు. పెరటితోటలు వేసుకుంటే కల్తీలేని కూరగాయలు మనకు లభిస్తాయని, దీంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం శ్యామల, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, జయశ్రీ, సుధామాధవి, రేణుక, స్వాతి, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత ఉగాది కేలండర్ల పంపిణీ

కుప్పంరూరల్, మార్చి 23 ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ఉగాది కేలండర్లను గురువారం కుప్పం పట్టణంలో పంపిణీ చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఈ కేలండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణ, ప్రకాష్, కృష్ణారెడ్డి, శరవణ, శివ, మంజునాథ్ శెట్టి, కృష్ణన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇసిజికి 55 వేలు బహుకరణ



**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ వైద్యశాలకు దొడ్ల రుక్మిణిమ్మ వరదారెడ్డి చారిటబుల్ ట్రస్టు చెన్నై వారు55 వేల రూపాయాలు ఇసిజి మిషన్ కి అందజేశారు. దొడ్ల కోదండరామిరెడ్డి ద్వారా 55 వేల రూపాయాలుచెక్కును హాస్పటల్ సూపర్నెట్ డాక్టర్ లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాతు దొడ్ల కోదండరామిరెడ్డితమ వైద ్యశాలకు పూర్తి స్దాయిలో సహకారం అందిస్తున్నారని ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అంగన్‌వాడీలలో చిరుధాన్యాలపై అవగాహన



**బిట్రగుంట, మార్చి 23 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ఎస్‌జివి కండ్రిక, కోవూరుపల్లి గిరిజన కాలనీలలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగంపై పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలలో పోషక విలువలు వుంటాయని వాటిని విరివిగా కేంద్రాలలో వినియోగించాల్సి న ఆవశ్యకత గురించి వివరించారు. భాస్కరగిరివారికండ్రిక కేంద్రంలో జరిగిన సూపర్‌వైజర్ సుహాసిని, కార్యకర్తలు సుశీల, రమాభాయి, కోవూరుపల్లి గిరిజన కాలనీలో మహిళా సంరక్షణ కార్యదర్శి కె.మౌనిక, కార్యకర్తలు ప్రమీల,అనూష, విజయలక్ష్మి, గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నేర్చుకునే అంశాలను మననం చేసుకోవాలి




**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** తరవలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి విద్యార్థులు నేర్చుకున్న అంశాలను మననం చేసుకునేలా దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందని ప్రముఖ మానసిక తత్వవేత్త సీహెచ్ రమేష్‌బాబు అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, ఈ దశలో విద్యార్థులు కొన్నింటిని త్యజించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా పరీక్షలు దగ్గరకు వస్తున్న ఈ సమయంలో విద్యార్థులు సినిమాలు, టీవీలు, కబుర్లు, పాటలు వంటివి త్యజించి చదువుపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చదవాలనే పట్టుదల, లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆశ ప్రతి విద్యార్థిలో తప్పక ఉండాలన్నారు. దీంతో పాటు ప్రతి విద్యార్థి తాము దేనికీ తక్కువ కాదనే పరిస్థితిని కల్పించుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా పరీక్షలు ముంచుకొస్తున్న సమయంలో నిరాశ, నిస్పృహ వంటివి చేరదీయరాదన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఫలితాలు మీ వెంటే ఉంటాయన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. తిరుపాల్ ..రమేష్‌బాబును శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఏ. సురేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిల్సి న అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ విభాగంలో నిర్వహిస్తున్న వెబ్ డెవలప్‌మెంట్ యూజింగ్ డిజాంగో అవగాహన సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజాంగో ఫ్రేమ్ వర్క్ ద్వారా వెబ్‌సైట్ డెవలప్ చేసే సాంకేతికతను అధ్యయనం చేసుకోవచ్చున్నారు. దీనిపైనే విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు సీఎస్‌ఈ విభాగాధిపతి వి. గాయత్రి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్స న్‌గా ఏపీఎస్‌డీసీకి చెందిన రవికుమార్, కన్వీనర్‌గా కే. చిరంజీవి, పి. విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ పి. చక్రపాణిలు వ్యవహరించారు.

## రాగి జావ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇప్పటికే జగనన్న గోరుముద్ద పథకంలో పౌష్టికాహారం అందిస్తుందని, మరలా వారంలో మూడు రోజుల పాటు మంచి పౌష్టికాహార విలువలు కలిగిన రాగి జావను అందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రదానోపాధ్యాయుడు బి. తిరుపాల్ అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు రాగిజావను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ రాగిజావను తీసుకోవడం వలన అందులో ఉన్న పోషకాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి తప్పక సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**సైదాపురం మార్చి 23 ప్రభాతవార్త** త్వరలో జరగబోయే పదోతరగతి పరిక్షలలో విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాధించాలనిమహిళా శక్తి ఆంధ్రప్రదేశ్ సంస్ద అద్యక్షురాలు విజయమ్మ తెలిపారు. మండలంలోని చాగణం ఊటుకూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదోవతరగతి విద్యార్దులకుపరిక్ష కిట్లు అయిన ప్యాడ్,పెన్స్,జామింట్రీ బాక్స్‌లు గురువారం పంపిణి చేశారు.ఈ సందర్భంగావిజయమ్మ మాట్లాడుతు పరీక్షలలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు.బాగా చదివి ఉన్నత స్దానానికి చేరుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొని రావాలని చెప్పారు.ఈఈకార్యక్రమంలో మార్పు సంస్ద వ్యవస్దాపకులు చిగురుపాటి పవన్, పాఠశాల ఉపాధ్యాయులు,మహిళా శక్తి సంస్ద ప్రతినిధులు లక్ష్మి,కిరణ్‌మయి,లక్ష్మి ప్రసన్న,సౌజన్య,మాదవి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు



**కలిగిరి, మార్చి23, ప్రభాతవార్త;** బద్రాచల రాములోరి కల్యాణానికి బక్తులు గోటితో వలిచిన బియ్యంతో బయలు దేరారు. సమరతసేవాసంస్థ ఆద్వర్యంలో గురువారం కలిగిరి లోని గ్రామదేవత శ్రీ కలిగిరిమ్మ దేవస్థానమునకు బక్తులు తాము గోటితో వలిచిన బియ్యంతో కదలి వచ్చారు. అనంతరం అమ్మవరి గుడిలో ప్రత్యేక పూజలు అనంతరం మేళతాళాలతో పూర్ణకలిశాలు, బియ్యం తో బక్తులు ఊరేగిపుగా బయలు దేరారు. కలిగిరి పురవీదుల్లో రామ సంకీర్తనలో బజన బృందం వేదపండితులు మంత్రోచ్చారణలమద్య కలిగిరిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామిగుడికి బక్తులు తెచ్చిన గోటితోవలిచిన బియ్యం అక్కడికి చేర్చినారు. అనంతరం మిగిలిన ప్రాంతాలనుండి బియ్యంతెచ్చే బక్తులు అందరు గుడిదగ్గరకు చేరిన పిమ్మట బద్రాచలం బయలు దేరుతామని రామ బక్తులు తెలిపారు.

## శ్రీరాముని బక్తులకు బోజన ఏర్పాట్లు చేసిన కాకర్ల ట్రష్టు



**కలిగిరి,మార్చి23, ప్రభాతవార్త;** కలిగిరిలోని సమరతసేవాసంస్త ఆద్వర్యంలో బద్రాచల రామునికి గోటితో వలిచిన బియ్యంతో బక్తులు కలిగిరిలోని కలిగిరమ్మ బయలు దేవస్తానమునుండి ఊరేగింపుగా బయలు దేరారు. మార్గమద్యంలో కలిగిరిలోని శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంవద్ద బక్తులు సేద తీర్చుకోగా అక్కడికి చేరిన బక్తులకు కాకర్ల ట్రష్టు అదినేత కాకర్ల సురేస్ బక్తులకు అన్నప్రాసాదాలు ఏర్పాటు చేశారు. అనంతరం సురేష్ బక్తుల యోగక్షేమాలు తెలుసుకొని వారికి అన్నప్రాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బద్రాచల రాములోరి కళ్యాణానికి బక్తులు గోటితో వలిచిన బియ్యాని పరమ పవిత్రంగా అందజేసే కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందాయకమన్నారు.అలాంటి రాముని బక్తులకుఉడతా సా యంగా తాను అన్న ప్రాసాదాలు అందజేయడం పరమ పవిత్రంగా బావిస్తునానన్నారు.ప్రయాణంలో అంతా మంచేజరగాలని అందరికీ ఆశ్రీరామచంద్రుని కరుణాకటాక్షాలు పొందాలు కోరుకుంటున్నట్లు సురేష్ తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ




**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పెద్దూరులో హెచ్‌డ బ్ల్యూ,ఎ డబ్ల్యూ, కేంద్రాలలో సూపర్‌వైజర్ వి.శకుంతల ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 3వ తేది వరకు జరుగుతుందని సూపర్‌వైజర్ తెలిపారు. చిరుదాన్యాల గురించి వాటి ప్రాధాన్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పోషకాహార లోపం మరియు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసిన రకరకాల ఆహార పధార్ధాలు తినాలని ఆమె సూచించారు.చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలు తింటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. అధికమైన పోషకాలు పొందవచ్చునని తద్వారా గుండె జబ్బులు, మదుమేహం, మలబద్ధకం ,పెద్దప్రేగు క్యాన్స ర్ రాకుండా నిరోదించవచ్చునని చెప్పారు.శక్తి స్దాయిలను పెంచుట కండరాల వ్యవస్దను బలోపేతం చేయడానికి చిరుధాన్యాలు బాగా ఉపయోగ పడుతాయని తల్లులకు అవగహన కల్పించారు. చిరుధాన్యాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వాసవి, సబ్బుమ్మ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కటౌట్‌కు పాలాభిషేకం



**నెల్లూరు సిటీ,మార్చి23,ప్రభాతవార్త** మాజీమంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా 13వ డివిజన్ కార్పొరేటర్‌నాగార్జున ఆధ్వర్యంలో అనిల్ కటౌట్ ఏర్పాటు చేసి పాలాబిషేకం చేశారు.అనంతరం అధిక సంఖ్యలో అభిమానులు,కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తన డివిజన్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేందుకు ఎమ్మెల్యే ఇచ్చిన ప్రోత్సాహం సహకారం మరువలేనిదని కొనియాడారు.ఎమ్మెల్యే అనిల్ ఆధరణ భవిష్యత్తులోనూ ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనిల్ ఆరోగ్య అష్టైశ్వర్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుని ప్రార్ధించారు.

## చిరుధాన్యాలతో పరిపూర్ణమైన ఆరోగ్యం



**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ పంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాంలో సూపర్‌వైజర్ కె. ఉమా ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వ తేది వరకు జరుగుతుందని సూపర్‌వైజర్ తెలిపారు. చిరుదాన్యాల గురించి వాటి ప్రాధాన్యత గురించి తల్లులకు అవగాహన వివరించారు. పోషకాహార లోపం ,రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసిన రకరకాల ఆహార పధార్ధాలు తినాలని ఆమె సూచించారు.చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలు తింటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. అధికమైన పోషకాలు పొందవచ్చునని తద్వారా గుండె జబ్బులు, మదుమేహం, మల బద్ధకం, పెద్దప్రేగు క్యాన్స ర్ రాకుండా నిరోదించవచ్చునని చెప్పారు.శక్తి స్దాయిలను పెంచుట కండరాల వ్యవ స్దను బలోపేతం చేయడానికి చిరుధాన్యాలు బాగా ఉపయోగ పడుతాయని తల్లులకు అవగహన కల్పించారు. చిరుధాన్యాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ సెంటర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమెతెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పదార్ధాలు వృదాచేయవద్దని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు పద్మ,అమృత,మహిళా పోలీస్ శివాని,ఆయాలు,ఆషా వాలింటర్ పాల్గోన్నారు.

## పెద్దలను గౌరవించడం మంచి సాంప్రదాయం



**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ప్రజ్ఞాప్రవాహ ఆద్వర్యంలో మాతృపిత్రు పాదాభివందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆలూరి శివమణిశర్మ మండల విద్యాశాఖాధికారి దిలీప్‌కుమార్, ప్రజ్ఞా ప్రభ కన్వీనర్ బాలాజి రవికుమార్ స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఆలూరి శిరోమణి శర్మ మాట్లాడుతు విద్యార్దులందరికి చిన్నప్పటి నుండి తల్లిదండ్రులను గురువులను పెద్దలను గౌరవించే సంస్కారాన్ని నేర్పాలని ఆప్రయత్నంలో భాగంగా నేటి పాదాభివందన కార్యక్రమాన్ని నిర్వహిస్టున్నట్లు తెలిపారు. మనిషికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను గురువులను జీవితాంతం మరవకూడదని వారి రుణాన్ని మనం వృద్దాప్యంలో తీర్చుకోవాలని ఈ సందర్బంగా తెలిపారు. విద్యార్దులందరు వారి తల్లిదండ్రుల కాళ్ళు కడిగి వారి వద్ద నుండి ఆశీర్వచనం తీసుకున్నారు.జీవితాంతం తోడుగా ఉంటామని ప్రతిజ్ఞచేయించారు. తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహనా ర్యాలీ




**వింజమూరు, మార్చి23ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో క్షయవ్యాధి పట్ల అవగాహనా ర్యాలీని చాకలికొండ ప్రాధమిక వైద్య ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మహీధర్, డాక్టర్ స ృజన ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ స ృజన మాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాధి నియంత్రణా దినోత్సవం సందర్భంగా పట్టణంలో మెయిన్ రోడ్డు వెంబడి ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు క్షయవ్యాధిపై అవగహన కల్పించామన్నారు. క్యాబరిలోసిస్‌మైకో బాసిలస్ అనే బ్యాక్టీరీయా వలన ఈ వ్యాధి వస్తుందన్నారు. వ్యాధి గ్రస్తుడు దగ్గినా, తుమ్మినా తుంపర్లరూపంలో సమీపంలోని వ్యక్తులకు గాలి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించేప్రమాదం ఉందన్నారు. ఊపిరితిత్తులు, శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందన్నారు. రెండువారాలు లేదా అంతకు మించి దగ్గు, జ్వరం, ఛాతీ నొప్పి , బరువు తగ్గిపోవడం , గల్లలో రక్తపుచారలు కనిపించడం తదితర లక్షణాలు ఈ వ్యాధివచ్చినట్లు నిర్ధారించవచ్చన్నారు. టిబి నియంత్రణకు ప్రభుత్వ వైద్యశాలలో పరిక్షలు నిర్వహించి నిర్ధారణ అయినవారికి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ప్రస్తుతం జిల్లాలోని పలు ప్రభుత్వ వైద్యశాలల్లో ఆధునిక క్షయనిర్ధారణా యంత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందకుండా ప్రతి ఒక్కరూ వైద్యం పొందవచ్చన్నారు. ఈకర్యాక్రమంలో సిహెచ్ఒ గిరికుమారి, సిహెచ్ఎన్ జయలక్ష్మి, టిబి సూపర్‌వైజర్ షబ్బీర్, సూపర్‌వైజర్లు అమరజ్యోతి, అంబటి వెంకటరెడ్డి, సిబ్బంది మల్లిఖార్జున, శివప్రసాద్, చిన్నయ్య, ఎఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు వరం - పోషణ్ అభియాన్ పథకం




**వింజమూరు,మార్చి23ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్‌అభియాన్ పథకం చిన్నారుల పాలిట వరప్రసాదమని చాకలికొండ వైద్యాధికారిణి సృజన, సిడిపిఒ పద్మజాకుమారిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ్‌పక్వాడ్ పక్షోత్స వాల్లో భాగంగా అంగన్‌శాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ పోషణఅభియాన్ పథకం ద్వారా చిన్నారుల శారీరక ఎదుగుదల , సంపూర్ణ ఆరోగ్యం వస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకవిలువలతో కూడిన ఆహారం , గర్భవతులు, బాలింతల సంరక్షణతోపాటు నిరంతరం వారిని పర్యవేక్షిస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నేటి నుండి ప్రారంభం కాబడిన పోషణ్‌పక్వాడ పక్షోత్స వాలను అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా నిర్వహించాలని సిడిపిఒ పేర్కొన్నారు. ప్రసవసమయంలో బిడ్డతోపాటు తల్లికూడా మళ్ళీ పుడుతుందనే నానుడి ఉందని , అంతటి కష్టమైన సమయం నుండి బయటపడ్డ తల్లి అనుక్షణం బిడ్డ లాలనలతో సహా తన ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధవహించి బిడ్డకు ఆరుమాసాల వయసు నిండే వరకు కేవలం తల్లిపాలు తప్ప ఏ ఆహారం అవసరం లేదన్నారు . వైద్యులు సూచించిన విధంగా బాలింతలు ప్రతిరోజు ఐరన్‌పోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు డి.శ్రీదేవి, ఎస్.సుజాత, పి.విజయలక్ష్మి, వి.హైమావతి, ఎస్.కె.షకీలా , వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కె ఉన్నతపాఠశాలలో సరస్వతీపూజ

**వింజమూరు, మార్చి23ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ గ్రామంలోని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సరస్వతీ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు సరస్వతీ పూజకు హాజరై అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజారి రంగనాయకులు శాస్త్రోక్తంగా సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తాము త్వరలో వ్రాయబోయే పరిక్షల్లోఉత్తమ శ్రేణిలో ఫలితాలు సాధించాలని కోరుకున్నారు. ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరిక్షల్లో విద్యార్థులు ఎలా రాస్తే మంచి మార్కులు సాధించవచ్చో తెలిపారు . ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెలుగోటి కృష్ణ శిష్యుడైన నందిగుంట గ్రామానికి చెందిన బూచి రమణారెడ్డి సూ ్కల్ విద్యార్థులకు అవసరమైన పరిక్షా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాగంబోట్ల కండ్రిగలో పోషణ పక్వాడ్ కార్యక్రమం



**వెంకటాచలం మార్చి 23 ప్రభాతవార్త** మండల పరిదిలోని నాగంబోట్ల కండ్రిగలోని అంగన్‌వాడి కేంద్రములో సిడిపివో అదేశాలు మేరకు సూపర్‌వైజర్ రమణమ్మ ఆద్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమును గురువారం నిర్వహించారు. తృణధాన్యాలు గురించి వివరించారు. గర్భవతిలకు పోషక విలువతో కూడిన ఆహారం ,గుడ్లు,పాలు,తీసుకోవలన్నారు. అంగన్‌వాడి కేంద్రములో పిల్లలకు నాణ్యమైన బోజనం అందజేయటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రములో పి.హైమ, కార్యకర్తలు ఎన్,కామక్షి, సిహెచ్,ఉమ, ఎమ్,స్వర్ణ, వి,మోహనమ్మ, పోదుపు,వివోఏ సుకన్య, పాల్గొన్నారు.

## బీసీ కులానికి అగ్రతాంబూలం వైసీపీ పాలనలోనే



**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే బీసీ కులానికి పెద్ద పీట వేసి యాదవ సామాజిక వర్గానికి చెందిన తనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. విజయవాడలోని శాసనసభలో గురువారం ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికి, సంస్థకు మంచి పేరు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో పయనించేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో మెరుగుపడ్డ పారిశుధ్యం



**కోవూరు, మార్చి23 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు కండ్రిగ, తదితర ప్రాంతాల్లో కాలువలు పూడిపోయి పరిసర ప్రాంతాలు దుర్గంధభరితంగా మారిపోయాయి ఈ ప్రాంతీయులు గురువారం వేగూరు కండ్రిగ వచ్చిన జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధ ర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కలెక్టర్ పారిశుధ్య విషయాన్ని డీపీవో దృష్టికి తీసుకువచ్చి సాయంత్రంలోగా ఈ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపడాలని ఆదేశాలు ఇచ్చారు. డీపీవో ఆదేశాలతో కోవూరు ఎంపీడీవో శ్రీహరి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ అశోక్‌కుమార్‌లు ఆ ప్రాంతానికి చేరుకుని పారిశుధ్య సిబ్బంది ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో ఏరానపటు చేసి యుద్ధప్రతిపదికన మురికి కాలువలు పూడిక తీయించి పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంత వాసులు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు :టిడిపి హితవు



**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** తెలుగుదేశం నాయకులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,పోలంరెడ్డి దినేష్‌రెడ్డిపైన వ్యక్తిగత విమర్శలు చేయడం వైసిపి నాయకులకు సరికాదని మండల టిడిపి అధ్యక్షులు ఎం.వి శేష య్య, జిల్లా బిసి కార్యదర్శి బత్తల హరికృష్ణా మాట్లాడుతుపోలింగ్ సమయంలో జరిగిన విషయంపైన మేము మాట్లాడితే వైసిపి నాయకులు దానిని పక్కన బెట్టి మా నాయకుడ్ని విమర్శించడం ఏమిటని వారు ప్రశ్నించారు. 2024లో ఎవ్వరు గెలిచేది జోస్యం చెబుతారా అని వారు ప్రశ్నించారు. మానాయకుడు ఆద్వ ర్యంలో మున్సిపాల్టీ ఎన్నికలు చేశాం. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్స వాలు చేశాం. తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు ఎక్కడ తగ్గలేదని అన్నారు. తెలుగుదేశం నాయకులు ఒక విషయాన్ని మాట్లాడితే వైసిపి నాయకులు దానిని వక్రీకరించి వ్యక్తి దూషణ చేయడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నించారు.వైసిపి నాయకులు ఇటువంటి వ్యక్తి దూషణలు మానుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్,బండ ్లకొండయ్య,తాళ్ల నరసింహ స్వామి,మైనార్టీ నాయకులు అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాంకో పౌండేషన్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన లగడపాటి



**సంగం మార్చి 23 ప్రభాతవార్త** సంగం మండలం అమరపనాయుడు కండ్రిక గ్రామంలో తన తల్లి లగడపాటి రామలక్ష్మమ్మ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన ల్యాంకో పౌండేషన్ వృద్ధాశ్రమాన్ని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ ప్రారంభించారు. ముందుగా కుటుంబసభ్యులతో కలిసి శుభ ముహుర్తాన ఇంటి వద్ద నుండి వృద్ధాశ్రమంకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న క్రిష్ట మందిరం వద్ద హోమాలు చేశారు. అనంతరం ఆశ్రమంలోని గదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లగడపాటి రాజ్‌గోపాల్ ఆశ్రమంలో ఉన్న గోశాలను సందర్శించి గోవులకు ఆహారం అందించారు. అనంతరం స్వగ్రామం సమీపంలో ఉన్న కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువను సరదాగా కాలినడకన వచ్చి పరిశీలించారు. కాలువ వద్ద సంతోషంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి పలువురున్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పధకాలు



**నెల్లూరు సిటీ, మార్చి23, ప్రభాతవార్త** కుల,మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పధకాలు అందిస్తూ పరిపాలిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జిల్లా వైసిపి అధ్యక్షురాలు21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ళ గౌరి తెలిపారు. 21వ డివిజన్‌రవీంద్ర నగర్ లోని పలుప్రాంతాల్లో డివిజన్ ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్ రెడ్డి తదితర అధికారులు స్థానిక నేతలతోకలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాలు,కరెంట్,డ్రైయిన్,సమస్యలపై స్థానికులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరి మాట్లాడుతూ పాదయాత్రలో నిరుపేదల ఇబ్బందులను తెలుసుకున్న సీఎంజగన్‌మోహన్‌రెడ్డి సమస్యలను అధిగమించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. డివిజన్‌లో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో కృషి చేశానని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్‌చార్జి ఆదాలప్రభాకర్‌రెడ్డి సహకారంతో డివిజన్‌న మరింత అభివృద్ధి చేస్తానని భరోసాకల్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరత్నం,గల్లా శ్రీనివాసులు,రవి,సురేష్,కోట సతీష్,రాజారెడ్డి,సుబ్బారావు,సాయి,మాల్యాద్రి,రియాజ్,రహమ్‌తుల్లా,సచివాలయ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సిఎంఏ ఫలితాల్లో సత్తా చాటిన జెనెక్స్ విద్యార్థులు



**నెల్లూరు,మార్చి23 ప్రభాతవార్త-విద్య** గురువారం విడుదలైన ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫలితాల్లో నగరంలోని స్థానిక జెనెక్స్ విజన్ అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి ఆల్ ఇండియా స్థాయిలో 10 ర్యాంకులు కైవశం చేసుకుని సత్తా చాటారు. సిఎంఏ ఫలితాల్లో జి.ముఖేష్ 496 మార్కులతో 12 ర్యాంకు కైవశం చేసుకని సత్తాచాటగా, బి.రామయ్య462 మార్కులతో 31వ ర్యాంకు సాధిం చారు. పి.ఐశ్వర్య 453మార్కులతో 38వ ర్యాంకు సాధించగా పి.సుప్రియ 450 మార్కులతో 40వ ర్యాం కును సాధించింది. జే ప్రవీణ్ కుమార్ 442మార్కులతో 47వ ర్యాంకు సాధించగా బి.హిమజ 442 మార్కులతో 47వ ర్యాంకును సొంతం చేసుకుంది. అలాగే వై.తేజస్విని 440 మార్కులతో 49వ ర్యాంకు సాదించి సత్తాచాటింది. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగరంలోని స్థానిక హరినా ధపురంలోని కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు పాల్గొని మాట్లాడారు. తమ విద్యార్థులు 10మంది ఆల్ ఇండియాలో ర్యాంకులు కైవశం చేసుకోవటం అభినందనీయమన్నారు. సిఎంఏ ఫైనల్ ఫలితాల్లో రెండు గ్రూపుల్లో 25 మందికిపైగా విద్యార్థులు ఉతీర్ణులు అయ్యారని, ఒకే గ్రూపులో 14మంది ఉన్నారన్నారు. సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో 507 మార్కులతో ఎం.విష్ణు ప్రనీత్ జాతీయస్థాయిలో29 వ ర్యాంకును సాధిచటం జిల్లాకే గర్వ కారణమన్నారు. అలాగే కె.చిన్న నారాయణమ్మ 497 మార్కులతో 38వ ర్యాంకు, షేక్.కౌషార్ 497 మా ర్కులతో 38వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఇంతటి ఘనవిజయాలు సాదించేందుకు కృషిచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మరో వారం రోజుల్లో ఐసి ఎంఏఐ ప్రాంగణంలో వీరికి ప్రాంగణ ఎంపికలను నిర్వ హించనున్నామని వారు పేర్కొన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన వారికి పుష్పగుచ్చాలు అందించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఓటు హక్కు వినియోగించుకున్న కావలి ఎమ్మెల్యే



**కావలి, మార్చి 23 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీలో గురువారం జరిగిన ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేసిన తర్వాత ఓటు వేసానన్న ఆనందాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## రంజాన్ ఉపవాస దీక్షలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, మార్చి 23 ప్రభాతవార్త** రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసాన్ని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారని తెలిపారు. నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్ష ఆచరించడంతో పాటు తమ దగ్గర వున్న మొత్తంలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాలు చేయడం గొప్ప విశేషమన్నారు. క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావం ఈ మూడించి కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్పసందే శమన్నారు. ఉపవాస దీక్ష ద్వారా ముస్లింల కుటుంబాలకు అల్లా ఆశీస్సులు కలగాలని వంటేరు కోరారు.

## నిరుద్యోగులకు కేటాయించిన ఉద్యోగాలు వెంటనే ఇవ్వండి



**నెల్లూరు అర్బన్,మార్చి23,ప్రభాతవార్త** కండలేరు ముంపు నిరుదో ్యగులకు కేటాయింపబడిన ఉద్యోగాలులో వెంటనే నియామకపత్రాలు ఇవ్వాలని బిజెపిన మామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగుగంగ ప్రాజెక్టు డిప్యూటీ పర్యవేక్షణ అధికారి ఏడుకొండలకువిజ్ఞప్తి చేశారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగాలకు కేటాయింపబడిన 23 మంది రోస్టర్ విధానం ప్రకారంఎంపికైన నిరుద్యో గులు తమ నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగేళ్లుగా నిల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆ జాబితా పెండింగ్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2010సిద్ధం చేసిన జాబితాలో పేర్లు నమోదు కాని వారు ఉద్యోగాల కొరకు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం వారికి తగిన న్యాయం చేయాల్సి ఉంది. అయితే 4ఏళ్లుగా పెండింగ్లో ఉన్న జాబితాలోని నిరుద్యోగులకు వెంటనే నియామకపత్రాలు ఇచ్చి వారి జీవితాలు కాపాడాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. నియామకపత్రాలు కొరకు ఎదురు చూస్తున్న వారి ని న్యాయస్థాన ఉత్తర్వులు తెచుకున్న వారిని ఒకే కోణంలో చూడకుండా సీనియారిటీ ప్రకారం తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నటు రమేష్ తెలిపారు. అధికారుల వద్ద తీవ్ర జాప్యం జరగడంపై ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్‌రెడ్డి,కళ్ళు భాస్కర్,నరసయ్య,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ దినోత్సవ విజయవంతానికి కృషి చేసిన సభ్యులకు మెమెంటోలు



**కావలి, మార్చి 23 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల విజయవంతానికి కృషి చేసిన సభ్యులకు గురువారం జ్ఞాపిక, మెమెంటోలు బహుకరించారు. కావలి రవి నర్సింగ్ హోమ్‌లో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాద రవికుమార్, అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగిన సైన్స్ వారోత్స వాలలో పాఠశాల యాజమాన్యాలు,తల్లిదండ్రులు, విద్యార్థుల విశేష స్పందన కనపడిందన్నారు. చాలా సంతోషంగా వుందన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల, శాస్త్రీయ దృక్పదం పెంపొందించేలా జనవిజ్ఞాన వేదిక చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే మరెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సైన్స్ వారోత్స వాల భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో 30 పాఠశాలల నుండి ప్రతి రోజు 150 మందికిపైగా పాల్గొని ప్రతిభను చాటిచెప్పారన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి హరనాధ్, ఆకుల రమణయ్య, ఖాదర్‌బాషా, వెంకయ్య, కందికట్టు నారాయణ, కళ్యాణి, హరినారపరెడ్డి,రఫీ, జాన్, చలపతి, మల్లికార్జున, హరిశ్చంద్రారెడ్డి, కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచుమర్తి అనురాధ గెలుపు పట్ల టిడిపి నేతల సంబరాలు

**రాపూరు,మార్చి23ప్రభాతవార్త** రాష్ట ఏమ్మేల్యే కోటాలో గురువారం అసెంబ్లీ హాలులో జరిగిన ఎమ్మేల్సి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్దిపంచుమర్తి అనురాధ అనుహ్యాంగా గెలుపొందడం పట్ల రాపూరులో పట్టణ టిడిపి ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ ఆధ్వర్యంలోసంభరాలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు సంబందించిన కౌంటింగ్‌లో అనురాధ 23 తోలి ప్రాధాన్యతా ఓట్లతో గెలుపొందటంఅధికార వైసిపికి పెద్ద ఎదురు దెబ్బ అన్ని ముక్తియార్ తెలిపారు. వెంకటగిరి మాజీ ఏమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి నేతలు టాపాసులు కాల్సి, స్వీట్లు పంచుకోని, జై తెలుగుదేశం, జై చంద్రబాబు అనే నినాధాలు చేస్తు సంబారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ ఉపాధ్యాక్షులు గజారా వేణుగోపాల్,నాయకులు సంకల పావయ్య,అల్లంరాఘువయ్య, ఎస్‌కె.గౌస్‌మోహిద్దీన్,సయ్యద్ అహ్మద్ భాషా,సిహెచ్ మహేష్, కె.బాలయ్య, ఎస్‌కె రసూల్, ఎస్‌కె లతీఫ్,సిహెచ్‌రాజా, సిరిపురం రాజా, సయ్యద్ ఫైరోజ్, సయ్యద్ హాబీబ్,ఎస్‌కె సికిందర్,బత్తల సాయి కుమార్,ప్రేమ్ పెంచలయ్య, ఎస్‌కెఅంజాద్, ఎస్‌కె గౌస్ భాషా,సురేంద్ర తదితరులున్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలుఎంతో అవసరం



**నెల్లూరు,మార్చి23 ప్రభాతవార్త-విద్య** శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదప డతాయని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. జేశాఫ్ ఆధ్వర్య ంలో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణలో మూడురోజులపాటూ నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ తొలిరోజు గురువారం ప్రారంబోత్సవంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని పోటీలను లాంచనంగా ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు క్రీడాపోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. అలసిన దేహాలకు క్రీడలు సేదతీరుస్తాయన్నారు. క్రీడల్లో గెలెపోటములు సర్వసాధారణమని, ఓడిన వారు రెట్టించిన ఉత్సా హంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. జర్నలిస్టులు వృత్తిలో నిబ్బదత్తతోఉంటూనే వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోవాలని కోరారు. అనంతరం సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు, రాష్ట్రబా ్యడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు క్రీడాపోటీల్లో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వికరించిన వారే విజేతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా సత్తా చాటాలని కోరారు. అనంతరం టాస్ వేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన క్రీడాజట్ల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కిచెన్స్ అధినేత, జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జేశాప్ జిల్ల గౌర సలహాదారు మౌంట్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.నరేష్, జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, నందకిషోర్, డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్ యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవల అవశ్యకతపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సీటీ,మార్చి23,ప్రభాతవార్త** రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 39ఏ ప్రకారం సమాజంలో అట్టడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వం అందించాల్సిన ఉచిత న్యాయసేవల అవశ్యకతను వివరించాలని కేంద్రాన్ని ఎంపీ నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరా సమయంలో ఎంపీ ఈ వివరాలను కోరారు. నేషలన్ లీగల్ సర్వీసెస్ అధారిటీ(ఎన్ఎఎల్ఎస్ఎ),డిజైనింగ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్ ఫర్ హోలిస్టిక్ యాక్సెస్(డిఐఎస్‌హెచ్ఎ),న్యాయబంధు తదితర పద్ధతులతో ప్రభుత్వం ఆర్టికల్ 39ఏ లక్ష్యాలను ఎంతవరకు సాధించగలదని ప్రశ్నించారు. టెలి-లా ఉప యో గం,ప్రత్యేకంగా మహిళలు,ఎస్టీ ఎస్సీలకు రాష్ట్రాల వారీగా 2023- 2024బడ్జెట్‌కేటాయింపు వివరాలు కోరారు. ఇందుకు కేంద్రమంత్రి కిరెన్ రిజీజు లఖితపూర్వక సాధానమిస్తూ సెక్షన్ 12చట్టంప్రకారం లబ్ధిదారులకు న్యాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 2022 నుంచి జనవరి 2023వరకు 5.53కేసులలో 9.75లక్షల మందికి ఉచిత న్యాయ సేవలు అందించామని తెలిపారు. 2023- 2024 ఆర్థికసంవత్సరం బడ్జెట్ అంచనాలలో రూ.200కోట్లు ఎన్ఎఎల్ఎస్ఎ(నేషనల్ లీగల్ సర్వీసెస్‌అధారిటీ)కి కేటాయించబడింద న్నారు .టెలి-లా,న్యాయ బంధు చట్టపరమైన సేవలను అందించడానికి పాన్ ఇండియా ప్రోబోనో డిస్పెన్సే షన్ ఫ్రేంవర్క్‌ను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. బడ్జెట్ అంచనాలలో మొత్తం 40కోట్ల బడ్జెట్ కేటాయింపు మొత్తం న్యాయమంత్రివ్వశాఖ కేటాయింపులు 3875,43కోట్ల రూపాయలు అని తెలిపారు.

## ఉదయగిరిలో టిడిపి సంబరాలు



**ఉదయగిరి మార్చి 23 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్‌లో టిడిపి శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతోసంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ చెంచలబాబుయాదవ్ మాట్లాడుతుఎమ్మెల్యే కోటా ఎంఎల్‌సి ఎన్నికలలో సొంతపార్టీ ఎమ్మెల్యేలే వైసిపి ప్రభుత్వానికి షాక్ ఇచ్చారని అన్నారు. టిడిపి అభ్యర్ధి పంచుమర్తి అనురాధ విజయం వైసిపి ప్రభుత్వ పతానినికి నాంది అని తెలిపారు. ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న మాట్లాడుతు ఎంఎల్‌సి ఎన్నికలలో గెలుపు ఓటమి గురించితక్కువ చేసిమాట్లాడిన వైసిపి నాయకులు అనురాధ గెలుపుతో నోరులు మూతబడ్డాయని తెలిపారు. రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ నాయకుల్ని కార్యకర్తలను కలిసి కట్టుగా ఎన్నికలలో కష్టపడిచంద్రబాబునాయుడ్ని సిఎం చేసే వరకు నిద్రపోమని తెలిపారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర వల్ల ప్రజలలోవిశేషమైన ఆదరణ లభిస్తుందని 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుందని వైసిపి రాక్షసపాలన అంతమయ్యేరోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బొజ్జా నరసింహులు, లాయర్ రామారావు, సందానిభాషా,అంబటి మస్తాన్,వెంకటస్వామి, శివ, గండిపాళెం సాయి, వెంకటేశ్వర్లు,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచమూర్తి విజయం చారిత్రాత్మకం

**వింజమూరు, మార్చి23ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ బలపరచిన అభ్యర్థి పంచమూర్తి అనూరాధ విజయం చారిత్రాత్మకమైనదని తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం 2024లో రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయానికి సూచకమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో తూర్పు రాయలసీమ, ఉత్తరాంధ్ర, పశ్చిమ రాయలసీమ స్థానాల్లోటిడిపి అభ్యర్థులు విజయబావుటా ఎగురవేసిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. రాష్ట్రంలో అధికార వైసిపికి ఓటమిదిశగా కౌంట్‌డౌన్ ప్రారంభమైందన్నారు. వైసిపి అరాచక పాలన పట్ల ఇప్పటికే ప్రజలు, నేతలు విసిగివేసారిపోయారన్నారు. తాజాగా గెలుపొందిన పంచమూర్తి అనూరాధ గెలుపుతో వైసిపి నేతల్లో కలవరం మొదలైన విషయం బహిరంగ సత్యమేనన్నారు. సొంతపార్టీ నేతలను అదుపులో ఉంచుకోలేని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వైనాట్ 175 అనడం హాస్యాస్పదమన్నారు. టిడిపి బలం తమ అధినేత చంద్రబాబు కాగా బలగం మాత్రం అకుంఠిత దీక్షతో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్న కార్యకర్తలు, నాయకులదేనన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోఉదయగిరి నియోజకవర్గం నుండి బొల్లినేని వెంకటరామారావు ఘనవిజయం సాధించి మెట్టప్రాంతం అభివృద్ధికి సృష్టికర్తగా నిలుస్తారన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం



**గుడ్లూరు,మార్చి23,ప్రభాతవార్త** గుడ్లూరు మండలం కొత్తపేటకు చెందిన ఉన్నం సాయికిరణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నా రు. గురువారం కొత్తపేటకు వచ్చి 9వేల రూపాయలు సాయికిరణ్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఆయన వెంట ముస్లిం మైనారిటీ ఉపాధ్య క్షులు షేక్.ఫిరోజ్,కొత్తపేటకు చెందిన కొందరు నేతలు పాల్గొన్నారు

## గిరిధర్‌రెడ్డి ధౌర్జన్యాలపై విచారణ చేపట్టాలి



**నెల్లూరు సిటీ,మార్చి23,ప్రభాతవార్త** కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అక్రమ ఆస్తులు దౌర్జన్యాలపై విచారణ చేపట్టాలని నెల్లూరు రూరల్ వైసిపి బూత్ కమిటీలఇన్‌చార్జి బోదుమల్ల విష్ణువర్ధన్‌రెడ్డి అధికారులను కోరారు. నెల్లూరు కస్తూరిదేవీ గార్డెన్స్ ఠాకూర్ కళ్యాణమండపంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్ ్య కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తనపై దాడి చేయించారని ఆరోపించారు. గిరిధర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని అధికారులకు కోరారు. టిడిపిలో చేరుతున్న గిరిధర్‌రెడ్డి పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆ పార్టీ నేతలకు హితవు పలికారు. గిరిధర్‌రెడ్డి అక్రమ ఆస్తులు గౌర్జ న్యాలపై విచారణ చ ఏపట్టాలని ప్రభు త్వాన్ని కోరారు..